ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 313 శనివారం 9-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

సీఎం స్థాయిని దిగజారుతున్న
## రేవంత్‌రెడ్డి
- తనను అరెస్టు చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు- మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం శైలి మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 8:** సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముం దా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

ఢిల్లీలో మరింత అధ్వానంగా
# గాలిలో నాణ్యత
### పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు



**న్యూఢిల్లీ, నవంబర్ 8** దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం
### రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



**సిమ్లా, నవంబర్ 8:** కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

ములాకత్ రాజకీయాలతో
## రేవంత్ బిజీ
### కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్ 8:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు.



## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది
### మహా ప్రచారంలో ప్రధాని మోడీ



**నాసిక్,నవంబర్8** కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు గుణపాఠం తప్పదు
### బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్

**న్యూఢిల్లీ, నవంబర్ 8:** దేశంలో జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. విద్వేష రాజకీయాలు ఎంతో కాలం మనలేవని, జనం మధ్య విద్వేషాలను ప్రేరేపించే వారికి జనం ఫుల్ స్టాప్ పెడుతారని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్‌లో నాలుగు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలు, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు తేజస్వి యాదవ్ ఈ విధంగా స్పందించారు. బీహార్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్న నాలుగు స్థానాలను తామే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాగా, జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే
### - టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
### - అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ - స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

**యాదగిరిగుట్ట,నవంబర్8:** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# కాంద్రకోట శేషమాంబ జ్ఞాపకార్థం వనవాసి పరిషత్‌కి వాటర్ ట్యాంక్ వితరణ


**తొలి సమయం చర్ల, నవంబర్ 08**
నేటి సమాజంలో చాలా వరకు అందరూ స్వార్థంతో నిండిపోయి బంధాలు అనుబంధాలను విలువలను పక్కనపెట్టి మనిషి బ్రతికుండగానే వారిని ఓల్డ్ ఏజ్ హోమ్ లోను దేవాలయాల వద్దను వదిలేసి వెళుతున్న సంగతి అందరికీ తెలిసినదే కానీ మనిషి మన మధ్య లేకపోయినా వారి జ్ఞాపకాలను వారు నేర్పిన ఆశయాలను మంచినీ ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా వారిని కొంతమంది మాత్రమే ఆచరిస్తున్నారు ఇదే క్రమంలో చర్ల మండలంలోని స్వర్గీయ కాంద్రకోట శేషమాంబ గారి జయంతి సందర్భంగా ఆమె కుమార్తె సుధారాణి గ్రామీణ వైద్యురాలు ఆమె మనవడు రాజేష్ కుమార్ లు కలిసి చర్ల మండలంలోని పేద విద్యార్థులు ఉండే వనవాసి కళ్యాణ పరిషత్ కు వారి అవసరాల నిమిత్తం స్వర్గీయ కాంద్రకోట శేషమాంబ గారి జ్ఞాపకార్థం వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ను రాత్రి ఒక పూట భోజనం ఏర్పాటు






చేయడం జరిగినది అదేవిధంగా అక్కడ ఉన్న పేద విద్యార్థులకు బిస్కెట్లు పంచటం కూడా జరిగినది. గతంలో కూడా వీరు వనవాసి కళ్యాణ పరిషత్ కు దుప్పట్లను వితరణ చేయడం జరిగినది. పేద విద్యార్థులకు వీరు చేసిన సహాయమును వనవాసి కళ్యాణ పరిషత్ కమిటీ వారు అభినందించారు. ఈ క్రమంలో సుధారాణి గ్రామీణ వైద్యురాలు రాజేష్ కుమారులు మాట్లాడుతూ తన ఓపాన శక్తి ఉన్నంతవరకు తమకు తోచినంత సహాయము కాంద్ర కోట శేషమాంబ జ్ఞాపకార్థం మంచి పనులు ఏదో రకంగా వీలున్నంతవరకు చేస్తామని ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తూ అవసరమైన చోట వారి స్తోమతకు తగ్గట్టు చేస్తామని తెలియజేయడం జరిగింది.సీనియర్ పాత్రికేయులు జవ్వాది మురళి మాట్లాడుతూ వీరు చేసిన సహాయము పిల్లలకు ఎంతగానో ఉపయోగపడిందని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా వీలున్నప్పుడు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ కమిటీ ఆశాలత,జవ్వాది మురళి, ప్రవీణ్ ,పాత్రికేయులు రామ్ లక్ష్మణ్ ,సునీల్ శ్రావణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు నూతన గృహప్రవేశలకు, వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్







**తొలి సమయం హుస్నాబాద్ /నవంబర్ 08**
శుక్రవారం నాడు హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట్ మండలం పోతారం జె లోని తుర్కొనికుంటలో బోడ కనకారెడ్డి నూతన గృహ ప్రవేశం కు హాజరైన మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, అలాగే రేగొండ గ్రామంలో గంగారబోయిన వనేష్ మేనకోడలు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హుస్నాబాద్ పట్టణం లో కౌన్సిలర్ భాగ్యరెడ్డి నూతన గృహ ప్రవేశం కు హాజరైన మాజీ మంత్రి సిద్దిపేట శాసన సబ్యులు తన్నీరు హరీష్ రావు తొ కలిసి పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో పిట్టల దేవదాసు అద్వకేట్ కూతురు వివాహానికి హాజరైన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.



# గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్ధులకు గిఫ్ట్ ప్యాకెట్స్ ,బిస్కెట్స్ పంపిణీ

## ట్యూషన్ సెంటర్లు ప్రారంభం


**తొలి సమయం వెంకటాపురం/ నవంబర్ 08**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని జిల్లా కాలనీ టేకులబోరు, మంగవాయి , ముకునూరుపాలెం రామచంద్రాపురం, మొర్రవానిగుడెం, ఆలుబాక, బర్రెబొంద , ఎదిరా గ్రామాల్లోని జి యస్ యస్ డే కేర్ సెంటర్లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 600 మంది నిరు పేద విద్యార్థులకు , పెన్నులు, టూత్ పేస్ట్ టూత్ బ్రష్ ,ఫాన్స్ పౌడర్, సబ్బులు, హార్లిక్స్ ప్యాకెట్స్, బిస్కెట్స్,గిఫ్ట్ ప్యాకెట్స్ లను మొర్రవనిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు దీలీప్ చేతుల మీదుగా మొర్రవనిగూడెం డే కేర్ సెంటర్ లోపంపిణీ చేసి ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులు గా మొర్రవని గూడెం పాఠశాల ఉపాధ్యాయులు బి దిలీప్ కుమార్ పాల్గొన్నా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సమస్త నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను





అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు మొర్ర%శీ% రాజేష్ , పున్నం ఆంజనేయులు, కనితి ముత్తయ్య, జయరాజు, సాధన, సంతోష్, శంకర్ రావు, స్వప్న సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , ఏసీన్ సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఎదురు కాల్పులు

## ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి









**తొలి సమయం చర్ల/నవంబర్ 08**: బీజాపూర్ జిల్లాలోని రేఖపల్లి ఉసూర్-బసగూడ-పామేడ్-తారెం ప్రాంతంలో నక్సలైట్లు ఉన్నట్లు సమాచారం అందడంతో డీఆర్జీ/ఎస్టీఎఫ్/కోబ్రా/సీఆర్పీఎఫ్ సంయుక్త పోలీసు బృందాన్ని సెర్చ్ ఆపరేషన్కు పంపారు.ఈ సోదాల్లో భాగంగా రేఖాపల్లి-కోమటపల్లి అటవీ ప్రాంతంలో 08.11.2024 ఉదయం 11 గంటల నుంచి నిరంతరాయంగా పోలీసులు, నక్సలైట్ల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి ఎన్కౌంటర్ తరువాత సెర్చ్ సమయంలో, యూనిఫాం ధరించిన 2 మంది మావోయిస్టుల మృతదేహాలు, 1 నాగ్ ఎస్ఎల్ఆర్ రైఫిల్ మరియు పెద్ద సంఖ్యలో ఇతర ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎన్కౌంటర్లో మరణించిన నక్సలైట్ల గుర్తింపును మొదలుపెట్టారు .సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

## రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి సమయం కరీంనగర్ /సైదాపూర్,నవంబర్ 08**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంత సుధాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ఊసకోయిల రాఘవులు,మిట్టపల్లి కిష్టయ్య, మ్యాకల రవీందర్,కొండ గణేష్,పోగు రమేశ్,యాదగిరి,విద్వాన్ రెడ్డి,సందీప్, యూత్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌ను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్



**తొలి సమయం కరీంనగర్ నవంబర్ 08**
మండలంలోని అనగోని తిరుపతి నమస్తే తెలంగాణ రిపోర్టర్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడగా శుక్రవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ నమస్తే తెలంగాణ రిపోర్టర్ తిరుపతిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,పాక్స్ చైర్మన్ బిళ్ళ వెంకటరెడ్డి,బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి,సుద్దాల నర్సింగ్,గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు


**తొలి సమయం కరీంనగర్ నవంబర్ 08**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశం హాల్ లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు ఆర్ దేవేందర్ రెడ్డి, రాచకొండ ప్రభాకర్, పెంచాల లక్మన్ రావు , శ్రీరాముల కిషన్, కూర శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, కోత్తకొండ శంకర్ , మురళి మనోహర్ , లక్ష్మారెడ్డి, నవాజ్, కొత్త ప్రకాశ్, కనుకుల సంజీవ్ రెడ్డి, పెంచాల ప్రభాకర్ రావు, కొత్త నర్సింహ రెడ్డి , అవినాశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణ భూమి పూజకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వానం

**తొలి సమయం కరీంనగర్, నవంబర్ 08**
ఈనెల 10 న ఆదివారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణంలో నిర్వహించబోయే నూతన కోర్టు భవన నిర్మాణ భూమి పూజకు ముఖ్యఅతిథిగా రావలసిందిగా



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ అలోక్ ఆరాదే కి ఆహ్వాన పత్రం అందజేసిన కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి .రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి,కార్యదర్శి బీమా సాహెబ్, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవ కిషన్ పాల్గొన్నారు.అనతరం హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కే. లక్ష్మణ్, హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్‌కుమార్, బి.విజయ్‌సేన్ రెడ్డి,శ్రావ ణ్‌కుమార్, ఇ.వి వేణుగోపాల్,పుల్ల కార్తీక్, శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు.నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణ భూమిపూజతో, పాటు ఎస్ఆర్ఆర్ కాలేజీ ఎదురుగా న్యాయమూర్తుల నూతన నివాస సముదాయానికి కూడా భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## టెట్ పరీక్ష ఫీజు పెంపు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

**తొలి సమయం, కరీంనగర్, నవంబర్ 08**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ సందర్భంగా పరీక్షా ఫీజు రుసుం ను భారీగా పెంచిందని, ఇది సమంజసం కాదని, పరీక్షా ఫీజు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా టెట్ పరీక్ష షెడ్యూల్ కోసం అభ్యర్థులు నిరీక్షిస్తున్నారని, ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన పరీక్ష ఫీజులను పెంచి అభ్యర్థులను ఇబ్బంది గురి చేయడం భావ్యం కాదన్నారు.



లక్షలాదిమంది నిరుపేద అభ్యర్థులు పెంచిన పరీక్ష రుసుమును చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షా ఫీజు విషయంలో పునరాలోచన చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# సీఎం రేవంత్..ఒక డైనమిక్ లీడర్!

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి**

**- మొగుళ్ళపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**- కేక్ కట్ చేసి..స్వీట్లు, పండ్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 8**

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్‌పై పోరాడి ప్రజల్లో డైనమిక్ లీడర్‌గా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి కేక్ కట్ చేసి, మండల కేంద్రంలో స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్న వయసులోనే రాజకీయాల్లో విలక్షణ నేతగా రేవంత్ ఎదిగారన్నారు. రేవంత్ రెడ్డి అనే పేరే ఒక ధైర్యం..మనస్థైర్యం..ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీని నడిపించి..పది సంవత్సరాల దొరల పాలనకు చరమగీతం పాడి, దొరల గడీలను బద్దలు కొట్టి, రాచరిక పాలనను అంతం చేసి, పేద ప్రజల కలల స్వరూపమైన ఇందిరమ్మ రాజ్యాన్ని, సుస్థిర పాలనను అందించే దిశగా..పేదలకు ఎన్నో వరాల జల్లులు కురిపించి..ఒక మహాభ్యుదాయంతో వరాల జల్లులను అందరికీ సమానంగా పంచుతూ, రాష్ట్ర ప్రజలందరికీ తానున్నానని భరోసానిస్తూ, సంక్షేమ ఫలాలే తన వారధిగా, రాష్ట్ర క్షేమమే తన ధ్యేయంగా, అందరినీ కలుపుకొని, అన్ని తానై, రాష్ట్రంలో సుస్థిర పాలనను కొనసాగిస్తూ..దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడానికి చేస్తున్న ప్రయత్నం అనిర్వచనీయమని, అమోఘమని, తెలంగాణలోని ప్రతి పౌరుని గుండెల్లో నీ స్థానం సుస్థిరమని, మరిన్ని సంక్షేమ పథకాల దిశగా మీ అడుగులు సాగాలని, నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు మీకు, మీ కుటుంబానికి కలకాలం సుఖ సంతోషాలు ప్రసాదించాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని, రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులు మీపై ఉండాలని ఆకుతోట కుమారస్వామి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, తక్కల్లపల్లి రాజు, మండ రవీందర్ గౌడ్, కెతిపెల్లి తిరుపతిరెడ్డి, ఏలేటి శివారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొమ్మరాజు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు పడిదల ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీల రాజు, కాంగ్రెస్ నాయకులు నల్ల లింగారెడ్డి, బండారి ఓదెలు, మధుకర్, క్యాతరాజు రమేష్, గుండారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నారగోని స్వప్న-మురళి గౌడ్**

**కేక్ కట్ చేసి..స్వీట్లు పండ్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 8 :**

కొండా దంపతుల ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వరంగల్ నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వరంగల్ మహిళా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్ హాజరైనారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనకు చరమగీతం పాడి, రాష్ట్రంలో సుస్థిర పాలనకు శ్రీకారం చుట్టడానికి ఒకే ఒక్కడుగా రేవంత్ రెడ్డి పోరాటం చేసి, ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రజల అభిమానాన్ని చురగొంటూ..ప్రజా రంజక పాలనను అందిస్తుంటే.. గతి తప్పి..మతి భ్రమించి..ప్రజలు తిరస్కరించిన సిగ్గు లేకుండా..నీతి మాలిన రాజకీయాలు చేస్తున్న బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కార్యకర్తలు కంకణ భక్తులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఎండి అయ్యుబ్, 20వ డివిజన్ అధ్యక్షుడు కుసుమ సతీష్ బాబు, మహిళా అధ్యక్షురాలు నమిల్ల లావణ్య, జన్ను వేణు, కంప ప్రకాష్, బూర నటరాజ్, ఎండి ఆఫీస్, దేవునూరి రవి, పరికి శివకుమార్, గొర్రె ప్రశాంత్, కూరాకుల చంద్రశేఖర్, చెమ్మెల గోవర్ధన్, పెండ్యాల స్వరాజ్, గొర్రె వంశీ, గొర్రె తరుణ్, ఫాజిల్, కుమార్, హజార్, పల్లకొండ హరికుమార్, పల్లకొండ రాజ మణి, పల్లకొండ కల్పన, ఓని రజిత, కొండా దంపతుల వీరాభి మానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కురవిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబురాలు



**తొలి సమయం కురవి నవంబర్ 8:**

కురివి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో అత్యంత వైభవంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కురవి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పిటిసి అంబటి వీరభద్రం గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆయన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మెహబూబా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, కొరివి ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి మాజి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, కొరివి కాంగ్రెస్తో నా అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ టెంపుల్ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ కోరి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ మాలోత్ లింగయ్య నాయక్ గాండ్ల సతీష్ బండి మల్లయ్య, ఆవుల రాంబాబు బండి సుధాకర్ బత్తుల వీరన్న బసవ విష్ణు, రామ్మూర్తి నాయక్ శ్యామల అశోక్ యూత్ నాయకులు కొర్ని అనిల్, మోడం విక్రమ్ దడిగల శరత్, దయ్యాల శ్రీధర్, మంగీలాల్ నాయక్ ఊరు శ్రీను తదితరులు పాల్గొన్నారు



### కీ:శే: యార ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వేముల మహేందర్ గౌడ్

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 8:**



జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు యార రవికుమార్ తల్లి కీ:శే: యార ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొమురోజు శ్రీనివాస్ లు ఆమె దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కీ:శే: యార ఐలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస భక్షపతి కురుమ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత సంబురంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

**రైతు ఖాతాల్లో 18 వేల కోట్లు జమ..**

**నవంబర్ 30 లోపు మిగిలిన 13 వేల కోట్లు పూర్తి చేస్తాం**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 8 :**

ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పాలనను పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో అత్యంత సంబరంగా జరిగాయి.. డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు. శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసారు.. బాణసంచా కాల్చారు.. అనంతరం శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ.. పాలన సురువై 11 నెలలు కావస్తుందని అన్నారు 6 గ్యారంటీలతో ప్రజలకు చేరువయ్యామన్నారు.. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధును ప్రతిష్టాత్మకంగా పూర్తిచేస్తూ 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు.. ఇంకో 13 వేల కోట్లు నవంబర్ 30 వరకు పరిపూర్తి చేస్తాడని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఓరో లేక ద్వేషంతో విమర్శలతో దుమ్మెత్తిపోస్తున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పరిపాలన విధానాన్ని గమనిస్తున్నారని, ప్రజల మద్దతు కాంగ్రెస్ కు ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో గణపురపు అంజయ్య.. మున్సిపాలిటీ కౌన్సిలర్లు. మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు..

## జిల్లా కేంద్రంలో న్యాయసేవ దినోత్సవం..


**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 8**




జిల్లా కేంద్రంలో న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు సెంటర్ నుండి మాను కోట ప్రధాన వీదుల్లో ప్లకార్డ్స్ తో న్యాయవాదులు,సిబ్బంది ర్యాలీ తీశారు. రాజీ మార్గమే రాజమార్గం అంటూ నినాదాలు చేశారు

### సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 8 :**



సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మాజీ సీఎం కేసీఆర్ కొడుకు కేటీఆర్ యాక్టింగ్ సీఎంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు,కేటీఆర్ రేవంత్ రెడ్డి రాజీ పడ్డారని అన్నారు. అందుకే ఈ ఫార్ములా రేస్,రేవ్ పార్టీ, డ్రగ్స్ కాళేశ్వరం తో సహా అన్ని స్కాముల్లో కేటీఆర్ ప్రధాన నిందితుడు అని తెలిసినా కూడా ఎందుకు జైల్లో పెడతా లేవు అన్నారు. ఎందుకు మీనమేషాలు లెక్కబెడుతున్నావు అని ప్రశ్నించారు.. ఒకప్పుడు జన్వాడఫామ్ హౌస్ పైన డ్రోన్ ఎగిరేసావని, నీ బిడ్డ పెళ్లి ప్రోగ్రాం ఉందని తెలిసి కూడా నిన్ను జైల్లో పెట్టిర్రు అట్లాంటిది ఇప్పుడు బయటపడుతున్న కేసుల్లో అన్నింటిలో కేటీఆర్ ప్రధాన నిందితుడు అని తేలిన నువ్వు ఎందుకు జైల్లో పెడతా లేవు. మతలబు ఏమిటి అని ప్రశ్నించారు.

# వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు**

**సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టం**

**శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం పద్మాకర్**





**తొలి సమయం, ఎల్కతుర్తి/నవంబర్ 08**

మూడు గంటల వ్యవధిలో 600 గణిత ఫార్ములాలను ఏకకాలంలో పఠించడం ద్వారా శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు రికార్డు సృష్టించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల వరంగల్ ఏజీఎం పద్మాకర్ తెలిపారు. ఈ నెల 6న బుధవారం సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్లో 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో చెప్పి ప్రపంచ రికార్డు సృష్టించారు.

ఈవెంట్లో 20 రాష్ట్రాల నుంచి 10 వేల మంది శ్రీచైతన్య విద్యార్థులు పాల్గొనగా అందరూ 3 నుంచి 10 ఏండ్ల వయసున్నవారే కావడం విశేషం. ప్రతిభ కనపరిచిన చిన్నారులకు యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అధికారులు అభినందనలు తెలియజేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యా ట్రిక్ వరల్డ్ రికార్డ్ పతకాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏజీఎం పద్మాకర్ మాట్లాడారు.

యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధుల పర్యవేక్ష ణలో ఈనెల 6న హైదరాబాద్ మియాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుతఘ ఘట్టమన్నారు. ఇందులో 20 రాష్ట్రాలకు చెందిన సుమారు పది వేల మంది విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా భాగస్వాములయ్యారని ఆయన వివరించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతి నిధులు శ్రీ చైతన్య విద్యా సంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డును ప్రదానం చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ రజనీకాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు, ప్రైమరీ ఇంచార్జీ గౌసియా, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ ప్రతిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాలలను ఇంకెంతకాలం అణచివేస్తారు..?

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**



**తొలి సమయం, ఎల్కతుర్తి, నవంబర్ 08**

దళితులకు రాజ్యాంగ అధికారం దక్కకూడదనే కుట్రతోనే ఎస్సీలను ఏబిసిడి లుగా వర్గీకరిస్తూ మాలలను అణచివేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆరోపించారు. మాల మహానాడు పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎల్కతుర్తి మండలంలోకి పాదయాత్ర ప్రవేశించింది. బావు పేటలో స్థానిక మాల మహానాడు నాయకులు, మహిళలు మంగళహారతులతో మహాపాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వరకు సాగిన పాదయాత్ర అంబేద్కర్ విగ్రహానికి పిల్లి సుధాకర్ పూలమాలలు వేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ కౌగిలిలో ఇరుక్కుని మనువాదుల ఏజెంట్ గా మారారని మండిపడ్డారు .ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ బద్ధంగా జరగలేదని న్యాయస్థానాలు మనువాదుల జేబు సంస్థలుగా మారాయని ఆయన విమర్శించారు. న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన వెంటనే రాష్ట్రంలో అమలు సాధ్యమా..?కాదా ..?అనే విషయాన్ని పరిశీలించకుండా వర్గీకరణను వెంటనే అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడానికి ఆయన తప్పుపట్టారు. ఏ రీతిన వర్గీకరణ చేపడతారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో మాలలు ,మాదిగలు జనాభా పరంగా సమానంగా ఉన్నారని, అయినా మాలలను తక్కువ చేసి చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను తరిమికొట్టేందుకు మాలల సిద్ధంగా ఉండాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. 38 రోజులపాటు 35 నియోజకవర్గాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం డిసెంబర్ 1న హైదరాబాద్ కు చేరుకుంటుందని హైదరాబాదులో నిర్వహించే మాలల సంగ్రామ యాత్రకు లక్షల మంది మాలలు, మాల ఉపకులాలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్రి వెంకటస్వామి, మాల మహానాడు నాయకులు మేడి అంజయ్య, దామెరసత్యం ,ఇరుకుల్ల యాదగిరి ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు డబ్బ రవి, వెంకటస్వామి, ఆర్య, కిషోర్ ,ఎల్కతుర్తి మండలాధ్యక్షుడు పప్పుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మద్రి అమరేందర్, బందెల రామచంద్రం, గూడెం నాగరాజు, గూడెం సురేందర్, కర్రె తిరుపతి, పృథ్వీరాజ్, గొల్లపల్లి సంపత్, కర్రి లక్ష్మణ్ ,మద్రి శ్రీనివాస్, నిమ్మల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

**- సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు - సీఎం వెంట నడిచిన పలువురు మంత్రులు**



**యాదాద్రి భువనగిరి,నవంబర్8:** మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

## చర్లలో నేడు విద్యుత్ అంతరాయం

**తొలి సమయం చర్ల,నవంబర్ 08**

శనివారం 9 /11 /2024 రెండవ శనివారం, చర్ల లోని విద్యుత్తు ఉపకేంద్రం (సబ్ స్టేషన్) లో మెయింటెనెన్స్ చేయుచున్నందున, చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.కావున వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు.

## చర్చలకు రమ్మని పిలిచి బెదిరించిన ప్రెస్ క్లబ్ సభ్యులపై చర్య తీసుకోవాలి

**పోలీస్‌లకు డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు**

**తొలి సమయం హన్మకొండ, నవంబర్ 08**

1969 తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశానికి హాజరు కావాలని వరంగల్ జిల్లా ఎన్ ఎస్ టీ వీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్‌ను ఆహ్వానించిగా యాజమాన్యం ఆదేశాల మేరకు వెళ్లిన రిపోర్టర్‌ను అక్కడి ప్రెస్‌క్లబ్ కోశాధికారి దారుణంగా అవమానించి అవహేళన చేశారు. బుధవారం రోజు వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి, కొంతమంది సభ్యులు ఎన్ ఎస్ టీ వీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్‌ని చర్చలకు రమ్మని ఫోన్ చేసి పిలిచి నానా హంగామా చేసి నఖిలీ జర్నలిస్టులంటూ,గేటుకు తాళం వేసి, భయభ్రాంతులకు గురిచేసి పైశాచిక ఆనందాన్ని పొందారు. ఈ విషయంపై ప్రెస్ క్లబ్ కోశాధికారిపై మరుసటి రోజు చర్చలకు రమ్మని పిలిచి భయభ్రాంతులకు గురి చేసిన వారి సభ్యులపై సుబేదారి పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు బాధిత జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం సభ్యులు మాట్లాడుతూ బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్‌పై అన్ని సంఘాలకు హక్కు ఉంటుందని దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. ఇక మీదట నకిలీ జర్నలిస్టులని తప్పుడు ప్రచారాలు చేసేవారిపై తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## జర్నలిస్టును పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన పొన్నం యువసేన నాయకులు తంగళ్ళపల్లి రమేష్



**తొలి సమయం, ఎల్కతుర్తి, నవంబర్ 08**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందినమెట్రో ఉదయం, హుస్నాబాద్ నియోజకవర్గ రిపోర్టర్ కందుకూరి మహేశ్వర చారి కొన్ని రోజుల క్రితం చేతికి గాయాలు కావడంతో వారిని శుక్రవారం వారి ఇంటికి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పొన్నం యువసేన నాయకులు తంగేళ్లపల్లి రమేష్‌ను ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జర్నలిస్ట్ మహేష్‌చారికి పండ్లు అందించారు. ఆరోగ్యాన్ని మంచిగా చూసుకోవాలని ధైర్యం చెప్పారు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. మంచి చెడు కోసం అహర్నిశలు సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు వారి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క జర్నలిస్ట్ మిత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జర్నలిస్ట్ సంక్షేమము నుండే కాకుండా ప్రభుత్వపరంగా వారికి సహాయం అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలమనీల్ కుమార్,అంచనగిరి వెంకటరమణ, నాగరాజు, వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యా,వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

**తొలి సమయం హైదరాబాద్**

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్య రంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరికి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ద పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిం దిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101